ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 12-06-2025 పేజీలు : 8



## అక్రమంగా మా భూముల నుండి దారితీ వేస్తున్నారు..

### భూ బాధితుల ఆవేదన

- పట్టా పొలాల నుండి బాట తీసే అధికారం ఎవరికి ఉండదు- మిమ్మల్ని ఎవరైనా ఇబ్బందికి గురి చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి
- వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం విజయలక్ష్మి

పర్వతగిరి, జూన్ 11 (ప్రజాజ్యోతి):
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రానికి చెందిన స్థానిక రైతులు ఎలాంటి అనుమతుల్లేని దారిని మా పోలాల్లో నుండి తీస్తున్నారని మాకు ఇష్టం లేకుండా మమ్మల్ని బెదిరిస్తూ రాజకీయ ఒత్తిడికి గురిచేస్తూ వారి స్వలాభం కోసం లక్షల విలువైన మా భూములను పర్వతగిరి పట్టణ కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి తన భూమికి వెళ్లడానికి దారి ఉండాలని మా భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని జిల్లా కలెక్టర్, వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం విజయలక్ష్మి, రెవిన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ వరంగల్ డివిజన్ కె సత్యపాల్ రెడ్డి కి ఫిర్యాదులు చేశారు.

మిగతా 2లో...

## పీవీ విజ్ఞాన కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 11, ప్రజాజ్యోతి)
పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

మిగతా 8లో...

# ములుగు జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు

- ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే
- తల తాకట్టు పెట్టిన అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులందరికీ దశలవారీగా ఇల్లు మంజూరు
- త్వరితగటిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి - రాష్ట్ర పంచాయితి రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

7 లో..





ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):
ఇందిరమ్మ రాజ్యమంటే రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యం అని,గత పాలకులు చేసిన అప్పులను తీర్చుకుంటునే తల తాకట్టు పెట్టయినా అప్పులను తీర్చుతూ సంక్షేమ ఫలాలను అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని, అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు.బుధవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖలశమంత్రి సీతక్క,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ లకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శభరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తదితరులు పూలమొక్కలు అందజేసి సాదరస్వాగతం పలికారు. అనంతరం ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఇందిరమ్మ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా,నిర్మాణ పనులను రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటిసరఫరా స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శభరీష్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలసి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంచర్ల ఎంఆర్. ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రం లోని ప్రజాప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.22 వేల 500 కోట్ల రూపాయలతో రూ.4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని,గతంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిందని అన్నారు.గత పది ఏండ్లలో గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూంలు నిర్మించి ఇస్తామని పేదలకు సాకులు చెప్పి 10 ఏండ్ల కాలంలో కేవలం 93 వేల ఇండ్లకు టెండర్లను పిలిచి 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసిందని,గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందమైన బొమ్మలు చూపుతూ 2 సార్లు ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చారని తెలిపారు.రాష్ట్రం లోని ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 4.5 లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని,ములుగు నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏకు మరో 1500 ఇండ్లు మంజూరయ్యాయని, తాను మరో వెయ్యి ఇండ్లను మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు.ప్రతి గ్రామంలో విడతలవారీగా ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, మొదటి దశలో ఇండ్లు మంజూరు కాని వారు నిరాశ చెంద వద్దని సూచించారు.

## రజకులకు. నాయి బ్రాహ్మణ లకు. ఉచిత విద్యుత్ బకాయిలు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి

**-రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వేంకటేశ్వర్లు**



**రఘునాథపల్లి, జూన్ 11 ( ప్రజాజ్యోతి):**
ంరఘునాథల్లి మండల కేద్రం లో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వేంకటేశ్వర్లు మాట్లాడుతూ జూన్ 17న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని మాట్లాడుతూ గత ప్రభుత్వం రజకులకు 250 విద్యుత్తును కేటాయించారు ఈ ప్రభుత్వం రజకులకు నాయి బ్రాహ్మణులకు చెందినటువంటి విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించకపోవడం వేలకు వేలుగా బిల్లులు పెరిగిపోయాయి తక్షణమే ప్రభుత్వం చెల్లించాలి అని డిమాండ్ చేశారు రజకులకు ఇందిరమ్మ ఇండ్లలో ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని 50 సంవత్సరాల నిండిన రజకులకు మరియు నాయి బ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలని రాజీవ్ యువ వికాసంలో రజకులకు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రజకులకు ప్రమాద బీమా కల్పించాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం మండల నాయకులు మరి కూకల సారయ్య, మరి కూకల యాదగిరి, దశరథ, సోమనాథ్, ఉమేష్, పోదాల నాగరాజు, నరసయ్య నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు కల్వగురి ప్రభాకర్, నరేష్,ప్రవీణ్, రాములు, శివయ్య, ప్రవీణతదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి సభ్యులకు యోగాపై అవగాహన



**తొర్రూరు,జూన్11 ( ప్రజా జ్యోతి ):**
తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తొర్రూరుప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి కిరణ్ కుమార్ సారథ్యంలో యోగా శిక్షకులు మురళీకృష్ణ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నిర్దేశించిన కార్యక్రమాల ప్రణాళికలో భాగంగా బుధవారం ఉదయం వికాస తరంగిని సభ్యులకు అవగాహన కల్పిస్తూ నేర్పించి వారితో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి కిరణ్ కుమార్ తో బాటు యోగా శిక్షకులు మురళీకృష్ణ 35 రకాల ఆసనాలను నేర్పారు. యోగ విశిష్టతను తెలుపుతూ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో రోగాలు ఒక భాగంగా చేసుకొని అలవారించుకోవాలని ప్రాణాయామం వజ్రాసనం లాంటి ఆసనాలు మానవుని సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఆసనాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి తోరూర్ కోఆర్డినేటర్ గీతారెడ్డి, డాక్టర్ కె యాదగిరి రెడ్డి ,సత్యనారాయణ ,నాళ్ల కృష్ణమూర్తి,ఇమ్మడి రాంబాబు,డాక్టర్ రామారావు ఉపేందర్ రావు, ప్రసూన ,రేణుక ,శ్రీదేవి, అనురాధ ,శశికళ , జమున, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్ స్కూల్లో ఆఫ్లైన్ అడ్మిషన్లు కొనసాగుతున్నవి

**-ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్**

**రఘునాథపల్లి, జూన్ 11 ( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని మోడల్ స్కూల్ మరియు కళాశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు పాఠశాలలో నేరుగా విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించ బడును. ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశం కోరుకునే విద్యార్థులు పాఠశాలలో లభించు ఆఫ్లైన్ ఫార్మ్ నింపి దరఖాస్తు చేసుకొనగలరు. రిజర్వేషన్ల ప్రకారం సీట్లను కేటాయించబడును. దరఖాస్తుకు చివరి తేదీ జూన్ 19. మిగిలిన వివరాలకు ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ ని సంప్రదించాలని కోరారు. అదేవిధంగా ఈనెల ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు కొనసాగుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ మరియు కళాశాల ఉపాధ్యాయు లు, ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ ఆధ్వర్యంలో అశ్వరావుపల్లి గ్రామన్ని సందర్శించారు. ఆ గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆరవ తరగతి నుండి




ఇంటర్మీడియట్ వరకు చదవవలసిన పిల్లలని మరియు వారి తల్లిదండ్రులను కలిసి ఆదర్శ పాఠశాలలో ప్రవేశం పొందాల్సిందిగా కోరారు. అప్పటికప్పుడు స్పందించిన ప్రైవేట్ ఇనిస్టూట్ లో చదువుతున్న ఎనిమిది మంది పిల్లలు 6వ తరగతి, 9వ తరగతి మరియు ఇంటర్మీడియట్లో అడ్మిషన్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, మల్లం శ్రీధర్ మరియు కట్టా రాజు పాల్గొన్నారు.

## పార్టీ నిబంధనలకు కట్టుబడి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను

**-టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి జూన్ 11/ ప్రజా జ్యోతి /**
తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తో వారి నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ



సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తల అభివృద్ధికి కృషిని గుర్తించి రాష్ట్ర నాయకత్వం నాకు తెలంగాణ పిసిసి ఉపా ధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పిన అధిష్టానికి, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## బొడ్రాయివార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

**టేకుమట్ల జూన్ 11ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్లమండలంలోని గర్మిళ్ళపల్లిగ్రామంలోబుధవారం భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుపాల్గొన్నారు.ఎమ్మెల్యేకుకమిటీనిర్వాహకులు,గ్రామస్తులు,కాంగ్రెస్నేతలుశాలువాలుకప్పిడపుచప్పుళ్ళతోఘనస్వాగతంపలికారు. అనంతరంబొడ్రాయిభూలక్ష్మీవద్దఎమ్మెల్యేపూజలుచేశారు.ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూబొడ్రాయిభూలక్ష్మీతల్లిఆశీస్సులతోప్రజలంతాసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతోఉండాలనికోరుకున్నారు.గర్మిళ్ళపల్లి గ్రామఅభివృద్ధికిఅన్నివిధాలాకృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీజెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్



పార్టీనేతలు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డినీ కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి, జూన్ 11 ,ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారంహైదరాబాద్ లో తన కార్యాలయం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసినరాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు .బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ సర్పంచ్ లు కర్ర రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గాదె



రవీందర్ రెడ్డి మండల పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, ఉపేందర్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఎండీ యూసఫ్, సంపత్ రావు, బట్టు వీరు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట





**నర్సంపేట, ప్రజాజ్యోతిః**

నర్సంపేట పట్టణంలోని రామాలయం పాఠశాల ఆవరణలో గల నర్సంపేట -4 అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో మామిడి ఆకులు,బెలూన్ లతో తోరణాలు ఏర్పాటు చేసి,ముగ్గులు వేసి పండగ వాతావరణం తో అంగన్వాడీ టీచర్లు,ఆయా తల్లులకు పిల్లలకు స్వాగతం పలికారు. అనంతరం నర్సంపేట సెక్టార్ సూపర్వైజర్ రమ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నర్సంపేట ఐసీడీస్ ప్రాజెక్టు సీడీపీవో మధురిమ,ఎమ్ఇఓ సారయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రం లో పూర్వ ప్రాథమిక విద్య ద్వారా పిల్లలు శారీరక,మానసిక, మేధో వికాసాన్ని పెంపొందించుకుంటారని ఎలాంటి ఖర్చు లేకుండా అంగన్వాడి కేంద్రం లో నమోదు చేసిన వెంటనే ఆటపాటల ద్వారా మరియు ఆంగ్ల మాంధ్యమంలో విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యతో పాటు ఒక పూట భోజనం, గుడ్డు,స్నాక్స్ ఇస్తున్నామని తెలిపారు. రామాలయం పాఠశాలలో అంగన్వాడీ కేంద్రం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తున్నారని,అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరములు పూర్తయిన వారిని ప్రాథమిక పాఠశాలలో నమోదు చేస్తున్నారని ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. అనంతరం ప్రీ స్కూల్ పిల్లలకు తల్లులకు ఎగ్ బిర్యాని తో భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ శోభ రాణి, మాజీమున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు నాయిని సునీత, మాజీ వార్డు సభ్యురాలు తక్కలపల్లి ఉమ, స్థానిక అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, గౌసియా, ఆయా సునీత, విజయ, ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు భాగ్య, ఏఎల్ ఎమ్ ఎస్ సి కమిటీ సభ్యులు చంకేషి అనిత, చార్ల మౌనిక, బూస ప్రవళిక,గొర్రె శివాని, ఆర్ పిలు మాధవి,రజిత, ఉమ, ఆశకార్యకర్తలు రమ, జమున, తల్లులు దివ్య, శిరీష, మౌనిక, మానస, సౌమ్య, జ్యోతి, శోభ,సుమలత, లావణ్య,వజ్రమ్మ, రాజ,పద్మ, శాంత,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన : ఎమ్మెల్యే దొంతి





**నర్సంపేట, ప్రజాజ్యోతిః**

నర్సంపేట డివిజన్ పరిధిలో ఆయిల్ ఫాం సాగు చేసిన రైతుల కాపుదశకు వచ్చిన వాటి నుండి సేకరించిన గెలలను రైతులు విక్రయించడం కొరకు ఆయిల్ఫాం కంపెనీ తరపున కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట డివిజన్లో ప్రారంభించిన ఎమ్మెల్యే వారు మాట్లాడుతూ. కోవడం జరిగిందని, ఇప్పటివరకు సాగు చేసినటువంటి ఆయిల్ ఫామ్ యొక్క సాగు 6000 ఎకల వరకు ఉందని, ఇంకా రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. మార్కెట్ సమస్య, దళారుల సమస్య, కోతుల సమస్య, ధరల సమస్య లేనటువంటి పంట ఆయిల్ పామ్ దీనికి రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్ద రైతులు ఎత్తున సాగు చేయాలని కోరారు. **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ** ప్రతి ఏడాది స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా రైతులు ప్రత్యామ్నయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ఆయిల్ ఫామ్ పండించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందిన రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం గెలలు కొనుగోలు చేసిన తర్వాత రైతుకు చెక్కు రూపంలో ప్రభుత్వ నిర్ణయించిన ధర ప్రకారం డబ్బులు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్,రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జిఎం నారాయణ, డిహెచ్ఎస్ వో జి అనసూయ, ఉద్యాన అధికారులు జ్యోతి, తిరుపతి, రాకేష్, రైతులు పాల్గొన్నారు.

## ఎగ్ బిర్యానీకార్యక్రమాన్ని ప్రారంభించిఎమ్మెల్యే జీఎస్సార్



**టేకుమట్ల జూన్ 11 ప్రజాజ్యోతి న్యూస్ః**

మండలంలోనిపంగిడిపల్లి గ్రామంలోని అంగన్వాడి - 2 సెంటర్లో జిల్లా సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు. పిల్లలకుఎమ్మెల్యేఎగ్ బిర్యానీనివడ్డించారు. అంతకుముందు సుబ్బక్కపల్లిగ్రామంలోఅమ్మమాట,అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నారులకు మంచి పౌష్టికాహారంఅందించాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎగ్ బిర్యానీలను ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతివారానికిరెండుసార్లు ఎగ్ బిర్యానీ అందించనున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలనిసూచించారు. చిన్నారులకే కాకుండా గర్భిణీలు, బాలింతలకు కూడా మంచి పౌష్టికాహారం అందిస్తున్నట్లుఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాలుగోన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర



**టేకుమట్ల జూన్ 11 ప్రజాజ్యోతి న్యూస్ః**

టేకుమట్లమండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసినఎమ్మెల్యేగండ్రసత్యనారాయణరావుసుబ్బక్కపల్లి,పంగిడిపల్లిలోఅంగన్వాడిబిల్డింగ్,అంకుషాపూర్,వెంకట్రావుపల్లిలోఇందిరమ్మఇండ్లు, సీసీరోడ్లు,దుబ్యాలలోఇందిరమ్మఇండ్లు,సైడ్కాలువ,కలికోటిపల్లె,ఆరేపల్లెలో గ్రామపంచాయతీబిల్డింగ్,ఇందిరమ్మఇండ్లు,టేకుమట్లరామకృష్ణాపూర్(టి), ఆశిరెడ్డిపల్లె,పెద్దంపల్లి,వెలిశాల,రాఘవపూర్,గర్మిమిళ్లపల్లి,రామకృష్ణాపూర్(వి),ఎంపేడు,వెల్లంపల్లి,బండపల్లి,కుందనపల్లి,గుమ్మడవెల్లి,రాఘవరెడ్డిపేట,గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులకు మంజూరి పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకిలాల్,ఎంపీడీవో, ఎమ్మార్వో తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగాహాజరై మంజూరి పత్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ గ్రామమైనటేకుమట్లలో ఇందిరమ్మఇంటినిర్మాణం పూర్తి చేసుకున్న మాచర్ల సంధ్య రాజేష్ లకు చెందిన నూతన గృహప్రవేశమహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరంవారు. మాట్లాడుతూ ప్రతిపేదవాడిసొంతింటి కలను నిజంచేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి,మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎమ్మార్వో,ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీనాయకులుతదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల కు భూభారతి తో పరిష్కారం

### మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్



**పాలకుర్తి జూన్ 11/ ప్రజా జ్యోతి /** రైతుల భూ సమస్యలకు భూభారత్ తో పరిష్కారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన భూభారత్ సదస్సును మండల కేంద్రంలోని రైతు వేదిక లో బుధవారం తహసీల్దార్ నాగేశ్వర చారి ఆదేశాలకు ఆర్ఐ రాకేష్ ఆధ్వర్యంలో భూ భారతి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను తీసుకోవడం జరిగినది. గత ప్రభుత్వం ధరణి వ్యవస్థతో రైతులు ఇబ్బంది పడ్డారని భూభారతి తో సమస్యలుపరిష్కారమైతయని రైతులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాకేష్ మాట్లాడుతూ భూమికి సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం భుభారతి రూపకల్పనా చేసిందని,, రైతు తనకున్న భూమిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఉండేలా ఈ భుభారతి ఉపయోగపడుతుంది అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**జనగామ (కొడకండ్ల) : జూన్ 11 (ప్రజాజ్యోతి) :** మండలంలోని నీలిబండ తండా గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని బుధవారం అంగన్వాడి టీచర్ బానోతు సత్తమ్మ నిర్వహించారు. అంగన్వాడి సెంటర్లో లబ్ధిదారులకి, గర్భిణీ, బాలింతలు, పిల్లలు, 3 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి సెంటర్ కి ఆహ్వానిస్తూ పిల్లల్ని స్వాగతం పలికారు. అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ, బాలింతలకు పిల్లలకు ఎగ్ బిర్యానీ చేసి వడ్డించారు. ఈ కార్యక్రమంలో, ఆయా, గ్రామ పెద్దలు, తల్లులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలి

- ఎలాంటి ఒత్తిడిలేని ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- అందులో భాగంగానే ఈ అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమం
- రాష్ట్ర పంచాయితీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
అంగన్వాడీ కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలని, ఎలాంటి ఒత్తిడిలేని ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వస్తున్న అమ్మ మాట – అంగన్వాడీ బాట ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలోగల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా స్త్రీ , మశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకరతో కలసి జిల్లాలో అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా ఉండకూడదని, రాష్ట్రంలో 3 సం.లు నిండిన ప్రతీ బిడ్డ ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించాలనే గొప్ప లక్ష్యం తో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని,అందులో భాగంగానే ఈరోజు ఈ “అమ్మ మాట – అంగన్వాడీ బాట” కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. నేటి సమాజంలో చదువుల పేరు మీద పిల్లలపై ఎన్నో విధాలుగా ఒత్తిడి పెరుగుతుందని, దాని కారణంగా వారు ఎన్నో ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులకు దూరంగా పిల్లకు ఆహ్లాదకరం గా ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.తల్లి ఒడిలో నుండి అంగన్వాడీ బడి లోకి వస్తున్న పిల్లలందరికీ నాణ్యం విద్యను అందించడం కోసం అదే తల్లి ప్రేమతో వారికి సరైన విద్యా బుద్దులు నేర్పేలా అంగన్వాడీ టీచర్లకు ఇదివరకే ముందస్తు శిక్షణ ఇవ్వడం జరిగిందని, అంగన్వాడీ కేంద్రాలన్నీ ప్రీ స్కూల్స్ గా పని చేస్తాయని, ఈ ప్రీస్కూల్స్ లలో పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లేని ఆట పాటలతో కూడిన విద్యాభ్యాసం, నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని రాష్ట్రం లో మొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ ని ఈ రోజు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.తద్వారా పిల్లలు శారీరకంగా,మానసికంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా,బాధ్యతా యుతంగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సంక్షేమానికి మన ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే అంగన్వాడీ టీచర్లు, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను పెంచడం జరిగిందన్నారు.నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కు,లబ్ధిదారులు తీసుకుంటున్న సరుకుల్లో ఏమైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు పంపించి నాణ్యమైన సరుకులను మాత్రమే పొందాలని, వాటినే లబ్ధిదారులకు అందించాలని సూచించారు. అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ..తల్లితండ్రులు 3 నుండి 5 సం.లోపు వయస్సున్న తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించి వారు పూర్వ ప్రాథమిక విద్యను పొందేలా చూడాలని జిల్లాలోని తల్లి తండ్రులకు పిలుపునిచ్చారు.అనంతరం నల్లగుంట అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా ప్రీస్కూల్ (పూర్వ ప్రాథమిక విద్య)లో చేరిన చిన్నారులకు మంత్రి , జిల్లా కలెక్టర్,అధికార యంత్రాంగంతో కలిసి అక్షరాభ్యాసం చేయించారు. అదేవిధంగా 5 సం.లు వయస్సు నిండి ప్రాథమిక పాఠశాలకు ప్రమోట్ అయిన పిల్లలు ప్రత్యేక వస్త్రధారణలో రాగా వారికి మంత్రి సర్టిఫికెట్లు ప్రధానం చేసి “గ్రాడ్యుయేషన్ డే” నిర్వహించారు.అనంతరం జూన్ 12న ప్రపంచ బాల కార్మికవ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ తో కలిసి ఆవిష్కరించారు. ములుగు జిల్లాను బాలకార్మికులు లేని జిల్లా గా తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్జెడి ఝాన్సీలక్ష్మీ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,సిడిపిఓలు,శిరీష, ప్రేమలత, విజయ,జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్,జిల్లాలోని వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధి లోని సూపర్వైజర్లు, డిడబ్ల్యుఓ కార్యాలయం, డిసిపియు,సిహెచ్ఎల్ సఖి డిహెచ్ఈడబ్ల్యు సిబ్బంది, ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు,ఆయాలు ప్రీ స్కూల్ లో చేరిన పిల్లల తల్లితండ్రులు,గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో నేషనల్ మానిటరింగ్ టీం సభ్యుల పర్యటన



**జనగామ (కొడకండ్ల) : జూన్ 11 (ప్రజాజ్యోతి) :**
కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పరిశీలనలో భాగంగా బుధవారం నేషనల్ మానిటరింగ్ ఢిల్లీ టీం వారు జాయింట్ డైరెక్టర్ పుష్పలతకుమారి, సీనియర్ స్టాటస్టిక్స్ ఆఫీసర్ అంకిత్ లు మండలంలోని ఏడునూతుల, కొడకండ్ల గ్రామాలలో సందర్శించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) పనులు, సిసి రోడ్లు, పెన్షన్ తదితర కేంద్ర ప్రభుత్వ సంబంధించిన పథకాలను పరిశీలించారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైయిన్స్, వర్క్ సైట్లు సందర్శించి పరిశీలించారు. మొబైల్లో వచ్చిన ప్రతీ వర్క్ ఐడీలను పరిశీలించి రికార్డులను పరిశీలించారు, ఆసరా పెన్షన్ల లబ్ధిదారులతో, ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి, వారి జాబ్ కార్డ్స్, అప్లికేషన్స్ పరిశీలించారు. సెవెన్ రిజిస్టర్స్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన రోడ్లు పరిశీలన, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వినీత రెడ్డి, ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి, పిఆర్ డిఈ, ఎంపీఓ, పిఆర్ ఏఈ, ఏపీవో, ఏపీఎం, టీఏ లు, సీసీ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివో ప్రెసిడెంట్లు, సిఏలు, ఐకెపి మహిళలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుంది

**మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్**



**చెన్నారావుపేట జూన్ 11(ప్రజా జ్యోతి):**
ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.కాంగ్రెస్ తోనే పేదింటి కళ సాకారమవుతుందని అన్నారు..మండలంలోని లింగగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు..ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు లింగగిరి మాధారపు రాము సదయ్య నరేష్ యాకయ్య ప్రేమ్ కుమార్ ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్ గ్రామ అధ్యక్షులు చిందం కుమార్ వట్టే తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ లు మాధారపు భాస్కర్ గణేష్ యువ నాయకులు మాధరపు చరణ్ వట్టే శ్రీనివాస్ రెడ్డి కర్నాకర్ రెడ్డి కరుణాకర్ సుదర్శన్ రెడ్డి వెంకన్న ప్రభాకర్ సోమయ్య కొమ్మాలు చీకటి రాజు రవి కిరణ్ రెడ్డి వెంకన్న యాకంబరం నరేష్ సుధాకర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆట పాటల బడి.... చదువులమ్మ ఒడి

**అమ్మ మాట.. అంగన్వాడీ బాటకు స్పందన**



**డోర్నకల్ జూన్11(ప్రజాజ్యోతి)....**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బడిబాటకు మంచి స్పందన వస్తుందని పెరుమాండ్ల సంకీస గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండు బాబు తెలిపారు. బుధవారం గ్రామంలో మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను అంగన్వాడి పాఠశాలల్లో చేర్పించలని పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి టీచర్లు అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా ఆ వయసు పిల్లలను అంగన్వాడిలో చేర్పించడం వలన పిల్లల్లో మొదలయ్యే ఎదుగుదల గురించి అంగన్వాడీ టీచర్లు, గండుబాబు గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ క్షుణ్ణంగా తల్లిదండ్రులకు వివరించారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన పిల్లల్లో మానసిక ఉల్లాసం మరింతగా పెరుగుతుందని వారు తెలియజేశారు. పిల్లల పెరుగుతున్న వయసును గుర్తుంచుకొని వారికి ప్రాథమిక పాఠశాల పై అవగాహన కలిగే విధంగా అంగన్వాడి పాఠశాలలో మాత్రమే నేర్పడం జరుగుతుందని వారు తెలియజేశారు. పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అమ్మ మాట అంగన్వాడి బడిబాట అంటూ వారు గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులు వినియోహించుకోవాలని తెలియచేసారు. అమ్మ మాట అంగన్వాడీ బడి బాట కార్యక్రములో, గండు సీత,గండు పద్మ, దేశబోయిన ధనలక్ష్మి,మాజీ సర్పంచ్ బొబ్బలక్ష్మి, మంజుల ఆదెమ్మ, ఆదెమ్మ, దోమల కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు

- ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే
- తల తాకట్టు పెట్టిన అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులందరికీ దశలవారీగా ఇల్లు మంజూరు
- త్వరితగతిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి.
- రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క



ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే ఉచితంగా ఇసుక కోసం కూపన్లను అందజేయాలని రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. అటవీశాఖ అధికారులు సైతం ఇండ్ల నిర్మాణ పనులను అడ్డుకోవద్దని అన్నారు.ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని పనుల పురోగతిని బట్టి ప్రతి సోమవారం చెక్కులను అందించడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజులలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు తమకు అండగా ఉండాలని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి పేదలకు డబల్ బెడ్ రూంలు అందిస్తామని మోసం చేశారని,నేడు ఇందిరమ్మ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడంతో దానిని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు దృష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి పేదవాడికి నీడని అందించడంతోపాటు కడుపునిండా తిండి తినడానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం,ఇచ్చిన హామీలు అన్నింటిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని వివరించారు. జిల్లాను పూర్తిస్థాయిలో పర్యాటక ప్రాంతంగా మార్చడానికి నిధులు కేటాయించడం జరిగిందని, 70 కోట్ల రూపాయలతో రామప్పలో పనులు చేపట్టడమే కాకుండా 30 కోట్ల రూపాయలతో ఐలాండ్ అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొంది పలు రకాల వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఇక్కడి ప్రాంతంలోని మహిళలకు ఇతర ప్రాంతాలలో ఎంతో ప్రాచుర్యం పొందిన బొంగు చికెన్ పై శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని,పేదల గూర్చి ఆలోచించే ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. మంత్రి సీతక్క ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం ములుగు జిల్లాలోనే మా నియోజకవర్గంలోని రెండు మండలాలు కూడా జిల్లాతో పాటు అభివృద్ధి చెందుతు న్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఇంతవరకు ఏ మంత్రి వెళ్ళని తెలంగాణ రాష్ట్రానికి మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లా లోని టేకులగూడెం అనే చిన్న ప్రాంతంలో కూడా స్వయంగా మంత్రుల ద్వారా ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన జరగడం ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు.గృహాలు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వమని ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఇక్కడి ప్రజలకు భూములకు పట్టాలు లేకపోవడంతో అనేక సమస్యలు ఎదురు అవుతున్నాయని అదే విధంగా కనీస అవసరాలు కూడు గుడ్డ నీరు అందించాలని దీనిలో భాగంగానే ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టామని తెలిపారు.ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని, త్రాగునీటికి కోసం కష్టపడి ఏజెన్సీ ప్రజలను దృష్టిలో ఉంచుకొని కేవలం 140 గృహాలు ఉన్న చిన్న గ్రామానికి కూడా ప్రత్యేక వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఆ గ్రామానికి నీరు అందించిన ఈ ఘనత రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు.తాను కూడా ఇందిరమ్మ గృహం లోనే విద్యను అభ్యసించానని,అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే ప్రతి పేదవారికి ఇందిరమ్మ గృహాలు అందుతున్నాయని తెలిపారు.భద్రాచలం నియోజకవర్గంలో 4500 గృహాలు మంజూరు అయ్యాయని ప్రతి పేద వాడికి పక్కా గృహం ఉండాలని ఉద్దేశంతో మరో అదనంగా 1000 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని రాబోయే కాలంలో ప్రజలు మళ్ళీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ.. మెడికల్ కాలేజ్ మంజూరు, ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ మంజూరు చేయడం,వీటితో పాటుగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ములుగు జిల్లాకు అత్యధికంగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ములుగు జిల్లాకు దాదాపు 4,900 వరకు ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యాయని , జిల్లాలోని ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు ఇవ్వడం జరిగిందని, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రజల ముందు ఉంచామని కలెక్టర్ వివరించారు.720 ఇందిరమ్మ గృహాలను పైలెట్ గ్రామాలలో నిర్మాణం మొదలు పెట్టామని,వాటిలో 613 గృహాలకు గ్రౌండింగ్ కూడా పూర్తయిందని,400 గృహాలు బేస్మెంట్ స్టేజ్ పూర్తయిందని,వాటిలో 300 గృహాలకు బేస్ మెంట్ బిల్ లక్ష రూపాయలు కూడా అందించడం జరిగిందని పేర్కొన్నారు.చాలామంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల విషయంలో అనేక సందేహాలు ఉన్నాయని వాటి నివృత్తి కోసం గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యంగా బిల్లుల విషయంలో ఆందోళన కూడా ఉండేదని మొదటి విడతలో బేస్ మెంట్ లక్ష రూపాయల బిల్ మంజూరు అవడంతో లబ్ధిదారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఇందిరమ్మ గృహాల విషయంలో జిల్లా యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా పని చేయడం జరుగుతుందని ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలను పాటిస్తూ లబ్ధిదారుల విషయంలో అర్హతల మేరకే ఎంపిక చేశామని చెప్పారు. లబ్ధిదారులకు కేవలం మూడు లేదా నాలుగు నెలలలోపే గృహనిర్మాణం పూర్తవుతుందని,ఐదు లక్షల రూపాయల లోపు గృహ నిర్మాణం ఏ విధంగా చేయాలనే అంశాలపై కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్,ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ పేరిట కక్ష సాధింపు చర్యలు

## దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 11, ప్రజాజ్యోతి**

నీళ్లు నిధులు నియామకాల నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించి ఆ గమ్యాన్ని ముద్దాడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన యోధుడు పోరాట వీరుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా ఏర్పాటు చేసిన కమిషన్ ముందుకి బుధవారం రోజున కేసీఆర్ హైదరాబాద్ లోని బీఆర్కే భవన్‌కు హాజరు కాగా అక్కడికి దాస్యం వినయ్ భాస్కర్ పశ్చిమ నియోజకవర్గ శ్రేణులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ తెలంగాణతాగునీటి, సాగునీటి తండ్లా టను తీర్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయానికి కనీసం ఒక్క పంటకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని, కేసీఆర్ రెండున్నర ఏళ్లలో తాగునీటి సాగు నీటి అవసరాల కోసం ప్రాజెక్టుల పునరుద్ధరణ, రీ డిజైన్ లతో గోదావరి, కృష్ణ నది జలాలను ఒడిసిపట్టి తెలంగాణ మాగాణాలకు తరలించారని కొనియాడారు. కాంగ్రెస్ కమిషన్ల కేసీఆర్‌ను తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన ప్రజల హృదయాల్లో ఆయన సాగునీటి తాగునీటి అవసరాల కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.

## పెంచిన చార్జీలకు నిరసనగా

# కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం

**విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్ర**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి**



**పరకాల, జూన్ 11, ప్రజా జ్యోతి**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలు పేదలకు పెను భారం అవుతున్నాయని హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పరకాల పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన తెలిపి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, బిజెపి పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్. పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు. బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి దగ్ధం చేసి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఫ్రీ బస్సులు అని తెలిపి పేద, మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం బస్‌పాస్ చార్జీలను పెంచి విద్యార్థులపై పెనుభారం మోపిం దని, పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల మండల అధ్యక్షులు రాజ్ కుమార్, నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, బిజెపి నాయకులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, కాచం గురు ప్రసాద్, దేవునూరి మేఘనాథ్, ఆర్ని జయంత్ లాల్ ,మార్త రాజభద్రయ్య , కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, బండి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్ బిర్యానీ మెనూ ప్రారంభించిన పరకాల యంపీడీఓ

**పరకాల, జూన్ 11, ప్రజా జ్యోతి**



ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్, పరకాల మండలం,నాగారం సెక్టార్ సూపర్వైజర్ రాణి ఆధ్వర్యంలో నాగారం అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు ఎగ్ బిర్యానీ పంపిణీ కార్యక్రమంలో పరకాల యంపీడీఓ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అంగన్వాడీ సెంటర్ తనఖీ కి వెళ్ళగా అక్కడ ఒక పాప మాకు రోజూ పప్పుచారుతో తినబుద్ధి కావడం లేదని చెప్పగా పేద పిల్లల కోరిక మేరకు రాష్ట్రం లోని అన్ని అంగన్వాడీ సెంటర్ లలో వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.అనంతరం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నాగారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు కలిసి అంగన్వాడీ బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి, ఐకెపిసిసి రమాదేవి, అంగన్వాడీ టీచర్లు ప్రసన్న, రమాదేవి, కవిత, శ్రీలత,లక్ష్మి, రజిత, వివో ఏ విజయ, శారద, అంగన్వాడి హెల్పర్స్, మహిళా మండలి సభ్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి బడి గంట మోగింది...

**పరకాల, జూన్ 11, ప్రజా జ్యోతి.**



హన్మకొండ జిల్లా ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ నడికూడ మండలం నర్సక్క పల్లె గ్రామంలో బడి గంట మోగింది అనే కార్యక్రమం ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ ప్రైమరీ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, తెలుగు ఇంగ్లీషు పూర్వ గణిత పూర్వపాటవ సృజనాత్మకత ఆటలు పాటలతో విద్య విధానం ఉంటుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో ఫుడ్ మెనూలో ఎగ్ బిర్యానీ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్స్ పి. సరిత, కోడెపాక. సుప్రియ, బి. రజిని కుమారి, ఎం. లక్ష్మి , ఆయాలు రాధ, వనజ, ముత్యాలు రమ, గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పీవీ విజ్ఞాన కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 11, ప్రజాజ్యోతి)**
పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనుల గురించి పర్యాటక శాఖ డిఈఈ ధన్ రాజ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెయింటింగ్, ప్లంబింగ్, డోర్స్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రంలో ఆహ్లాదాన్ని పరిచే విధంగా మొక్కలు నాటాలన్నారు. గ్యాలరీలో ఫర్నిచర్, ఫోటోలు, జ్ఞాపికలను ఏర్పాటు చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం సమగ్ర వివరాలను తెలిపే విధంగా బ్రోచర్లను సిద్ధం చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం తుది దశ నిర్మాణ పనులు రెండు వారాల్లో పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి మహిళా సంఘం సభ్యులకు వారం రోజుల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. ఏర్పాటు చేసే క్యాంటీన్ లో ఏ ఏ ఆహార పదార్థాలు ఉండాలి, నిర్వహణ ఏ విధంగా చేయాలనే అంశాలను మహిళా సంఘం సభ్యులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఏఈ జీవన్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 11, ప్రజా జ్యోతి**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కనక లక్ష్మీ అనే మహిళతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ను ఎక్కడి నుండి తీసుకువస్తున్నారు, ఎంత ఖర్చయిందని, మహిళా సంఘంలో ఉన్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘంలో తీసుకున్న డబ్బులతో ఇంటి నిర్మాణ సామగ్రిని తెచ్చుకున్నట్లు లబ్ధిదారు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా చేసుకోవాలన్నారు.ఇంటి నిర్మాణానికి దశలవారీగా బిల్లులు వస్తాయి కాబట్టి త్వరగా నిర్మించుకోవాల న్నారు. ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మండలంలో ప్రైస్ కమిటీ ఉండాలని, మేస్త్రీలతో సమావేశం నిర్వహించాలని ఎంపీడీవోకు సూచించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు సిద్ధార్థ నాయక్, రవీందర్, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

**ములుకనూరులో అమ్మమాట-అంగన్వాడీ బాట**

**ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 11, ప్రజా జ్యోతి**
ఇదేళ్లలోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లోని ఐదో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట -అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల తల్లులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చిన్నారులు పాటలు, నేర్చుకున్న పాఠ్యాంశాలను చెప్పారు. అంగన్వాడీ టీచర్ శోభారాణి అంగన్వాడీ పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల నమోదు శాతాన్ని పెంచేందుకు అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 0-5



సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.